కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే విజయుడు

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్/అయిజ, జనవరి 10: ఇటీవల కాలంలో బాధ్యతలు చేపట్టిన జోగుళాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్‌ను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్, బీఆర్ఎస్ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, రఘురెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే అయిజ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాలని కలెక్టర్‌ను కోరినట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మద్దిలేటి, సాంబశివుడు, పాండురంగ, ఫీరోజ్, కృష్ణారెడ్డి, రాజు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, జనవరి 10 : జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుడు గంధం బాలపీరు చెల్లెలు బాలకృష్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి బుధవారం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ బాలకృష్ణమ్మ, తనది అన్నాచెల్లెళ్ల అనుబంధమని అన్నారు. చెల్లిని కోల్పోవడం చాలా బాధగా ఉందని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. యన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, కౌన్సిలర్లు కృష్ణ, రవి, కృష్ణ, నాయకులు పరంజ్యోతి, శరవంద, నాగరాజు, కృష్ణయ్య, రాంచందర్ ఉన్నారు.

గ్రామీణ స్థితిగతులపై అధ్యయనం

కొత్తపల్లి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న జయశంకర్ కళాశాల విద్యార్థినులు

మదనాపురం, జనవరి 10 : ప్రొఫెసర్ జయశంకర్ సామాజిక విజ్ఞాన కళాశాల (హైదరాబాద్)కు చెందిన బీఎస్సీ డిగ్రీ విద్యార్థినులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా గ్రామీణ కుటుంబ స్థితిగతులపై అధ్యయనం చేసినట్లు మదనాపురం కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త అనిత తెలిపారు. మండలంలోని నెలవిడి, కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం విద్యార్థినులు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. మొత్తం 17 మంది విద్యార్థినులకు గానూ 9 మందిని నెలవిడి, 8మందిని కొత్తపల్లి గ్రామానికి కేటాయించినట్లు తెలిపారు. రెండునెలలపాటు ఆయా గ్రామాల్లో విద్యార్థినులు నివసిస్తూ గ్రామస్తుల ఆరోగ్యం, పోషకహారం, పిల్లల పెంపకం, విద్య ప్రాముఖ్యత, వృత్తులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతను గ్రామ పటం, చార్ట్ చిత్రాల రూపంలో ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త అనిత, సర్పంచ్ అరుణ రమేశ్, గ్రామ పెద్దలు లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటయ్య, హనుమంతు, అంగన్‌వాడీ టీచర్ సువర్ణ, గ్రామస్తులు, విద్యార్థినులు అఖిల, శృతి, సమీక్ష, సుమ, సమీనా, లాస్య, అనుపమ పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు సదస్సు

ప్రదర్శనలతో రైతులకు సూచనలు చేస్తున్న మల్లారెడ్డి కళాశాల విద్యార్థినులు

మదనాపురం, జనవరి 10 : మండలకేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల హైదరాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థినులు రైతు సదస్సు నిర్వహించారు. విద్యార్థినుల గ్రామీణ వ్యవసాయ అనుభవంలో భాగంగా 58మంది 9గ్రామాలలో 3నెలల పాటు ఉంటూ వ్యవసాయంపై సాంకేతిక సలహాలు, సూచనలను రైతులకు ఇస్తారని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త రాజేందర్‌రెడ్డి అన్నారు. రైతు సదస్సులో భాగంగా భూసార సంరక్షణ, సేంద్రియ వ్యవసాయం, సుస్థిర వ్యవసాయం, యాంత్రీకరణ, సమగ్ర సస్యరక్షణ, సమగ్ర పోషకాల యాజమాన్యం, సమగ్ర వ్యవసాయ విధానాలపై నమూనాలను ప్రదర్శించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో కేవీకే హెడ్ దాదాసాహెబ్ ఖోగరే, శాస్త్రవేత్తలు సురేశ్‌కుమార్, భవాని, మస్తానయ్య, అనిత, కళాశాల ప్రొఫెసర్ శివశంకర్, అధ్యాపకులు కవిరాజు, హర్ష, సిబ్బంది, విద్యార్థినులు రమీజ, దివ్య, సాయిప్రియ, సుప్రజ, మౌనిక, గౌతమి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **MEHER SULTANA** R/o H.No 1-5-11/B, New Town, Mahabubnagar Town and Dist. T.S. hereby state that I have changed My husband name from **SHAIK HAJI SHAIK SAYEED BAVAZIR** (old name) to **SHAIK HAJI** (new name)

NT-MBNR

WANTED

★ప్రముఖ MK హాస్పిటల్, న్యూటౌన్, మహబూబ్‌నగర్ నందు రిసెప్షన్ నిస్ట్, ఫార్మసిస్ట్, హౌస్ కీపింగ్, నర్సింగ్ స్టాఫ్, మరియు సూపర్‌వైజర్ కావలెను. **Cell: 8328035779, 9311080108**

NT-MBNR

EMI PLOTS

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.

NT-314492

PLOT FOR SALE

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095

NT- 320376

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

బ్యాంకర్లు రైతులకు సహకరించాలి

- 20 వరకు మిల్లర్లు ధాన్యం అప్పగించాలి
- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్, హాజరైన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అధికారులు

గద్వాల, జనవరి 10 : బ్యాంకర్లు రుణాలు అందజేయడంలో ప్రజలు, రైతులకు సహకరించాలని కలెక్టర్ బీఎం సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో బ్యాంకర్లతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా బ్యాంకు వారీగా పంచాయతీలో సమావేశాలు ఏర్పాటు చేసి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని చెప్పారు. బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో గొర్రెలు, బర్రెలకు సంబంధించి రుణాలు మంజూరు చేయాలన్నారు. ఉపాధి పొందాలనుకునే వారికి నాబార్డు ద్వారా శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తే బాగుంటందని చెప్పారు. సమావేశంలో బ్యాంకు అధికారులు అయ్యపురెడ్డి, అధికారులు కాంతమ్మ, వెంకటేశ్వర్లు, గోవింద్‌నాయక్ పాల్గొన్నారు.

300 పడకల దవాఖాన పనులు పూర్తి చేయాలి

ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న 300పడకల దవాఖాన పనులు పూర్తి చేసి అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తన చాంబర్‌లో వైద్యాధికారులతోపాటు ఇతర అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ప్రధాన రహదారి నుంచి దవాఖాన గేటు వరకు సీసీరోడ్డు, దవాఖాన వెనుక భాగం వైపు కాంపౌండ్ నిర్మాణం సెప్టిక్ ట్యాంకు తదితర నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలంపూర్ 100 పడకల దవాఖానకు మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వడంతో ఇతర సదుపాయాలు వెంటనే కల్పించాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో వైద్యులు కిశోర్‌కుమార్,శశికళ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం మిల్లర్లు వెంటనే ఇవ్వాలి

వానకాలం-యాసంగికి సంబంధించిన సీఎంఆర్ బియ్యం మిల్లర్లు ఈనెల 20వ తేదీ వరకు ప్రభుత్వానికి అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వానికి ఇచ్చే సీఎంఆర్ బియ్యాన్ని 100శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. లేకపోతే మిల్లుల యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోగా మిల్లర్లు బియ్యం ఇవ్వకపోతే అధికారులదే బాధ్యతన్నారు. డీఎస్‌వోపై ఆరోపణలు వస్తున్నాయని మిల్లర్లు బియ్యం ఇవ్వకపోతే డీఎస్‌వో బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, డీఎం విమల, అధికారులు కనకయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా కేసీఆర్

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

రైతులకు తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా ఉంటారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండలం చిప్పదొడ్డి గ్రామానికి చెందిన రైతు బోయ బజారి అనారోగ్యంతో మృతిచెందగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి న రైతు బీమా నుంచి రూ.5లక్షల చెక్కు మంజూరైంది. దీనిని అతని కుమారుడు ఆంజనేయులుకు ఎమ్మెల్యే బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, నాయకులు వెంకటన్న, తిమ్మప్ప, శేషాద్రి, వెంకటేశ్, ఆంజనేయులు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

పాన్‌గల్, జనవరి 10 : పదోతరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మండలకేంద్రంలోని బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలలలో విద్యార్థుల తల్లిదండ్రులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇంటి వద్ద విద్యార్థులు క్రమం తప్పకుండా చదువుకునేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో హెచ్ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, జనవరి 10 : పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో జయశంకర్, ఎఫ్ఎల్ఎస్ నోడల్ అధికారి ఈశ్వరాచారి అన్నారు. మండలంలోని మనిగిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం వారు పరిశీలించారు. ప్రార్థన సమయానికి పాఠశాలకు చేరుకొని ప్రార్థనను గమనించారు. అదేవిధంగా 10వ తరగతి విద్యార్థుల లక్ష కార్యక్రమాన్ని స్లిప్ టెస్ట్, నోట్‌బుక్‌లను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని, లక్ష్య కార్యక్రమం అమలు ద్వారా వందశాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పెద్దమందడి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం గోపీనాథ్, హెచ్ఎం శంకర్‌గడ్, ఎంఈవో జయశంకర్, సీఆర్‌పీ లావణ్య, ఐఈడీ ఉపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు గౌడ్, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల ఉత్పత్తి, సరఫరాపై పటిష్ట నిఘా

- వర్టికల్ పనితీరును మెరుగుపర్చుకోవాలి
- జోగుళాంబ గద్వాల ఎస్పీ రితి రాజ్

మాట్లాడుతున్న జోగుళాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, జనవరి 10: జిల్లాలో మాదకద్రవ్యాల ఉత్పత్తి, సరఫరా, రవాణాపై పోలీస్ అధికారులు పూర్తిస్థాయిలో పటిష్ట నిఘా ఉంచాలని, ఆ కేసుల్లో పకడ్బందీగా విచారణ చేపట్టి నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలని ఎస్పీ రితి రాజ్ పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో బుధవారం జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత భవిష్యత్‌ను చిన్నాభిన్నం చేస్తున్న మాదక ద్రవ్యాల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై యాక్ట్ గైడ్ లైన్స్ ప్రకారం కేసులు నమోదు, విచారణ, పంచనామా చేపట్టే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. మాదకద్రవ్యాల కేసులో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పకడ్బందీగా లోతైనా విచారణ చేపట్టాలన్నారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో వర్టికల్ పనితీరును మెరుగుపర్చుకోవాలని, అందుకు ఆయా విభాగాల సిబ్బందిపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమావేశంలో ఏఎస్పీ రవి, సీఐ శ్రీనివాస్, ఎస్సైలు శ్రీకాంత్, అబ్దుల్ షుకూర్ అధికారులు పాల్గొన్నారు.

దైవచింతన అలవర్చుకోవాలి

- త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి

ఆలయంలో పూజలు చేస్తున్న స్వామీజీ

మల్దకల్, జనవరి 10 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి దర్శించుకున్నారు. స్వామీజీకి ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు, ఎంపీపీ రాజారెడ్డి, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆనంతరం ఆలయంలో స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు చేసి భక్తులనుద్దేశించి మాట్లాడారు. మానవులు ప్రతి రోజూ దైవచింతనలో ఉండాలన్నారు. అనంతరం భక్తులకు అరటిపండ్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీతారామిరెడ్డి, అమరవాయి వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, బాబు రావు, అరవిందరావు , చంద్రశేఖర్‌రావు, వెంకోబ రావు, శ్రీధర్‌రావు, నరేందర్, మధు, పరశురాముడు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

ఖిల్లాఘణపురం, జనవరి 10: ఈ నెల 20, 21వ తేదీన హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగే ఖేలో ఇండియా మహిళా కిక్‌బాక్సింగ్ పోటీలకు మండలకేంద్రంలోని కేజీబీవీ తెలుగు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థినులు ఎంపికయ్యారు. మొత్తం 37మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఎస్‌వోలు తెలిపారు. ఎంపికైన వీరిని సాయిచరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు అభినందించారు. అభినందించిన వారిలో ప్రకాశ్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్, యూత్ కాంగ్రెస్ నాయకులు లింగస్వామి పటేల్, అజీమ్ , కరాటే మాస్టర్ శివకృష్ణ, ఎస్‌వో లలిత, పీటీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా కిక్‌బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తున్న నాయకులు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

గద్వాల రూరల్, జనవరి 10 : గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈనెల 12న నిర్వహించనున్న జాతీయ స్థాయి మహిళా క్రికెట్ (అండర్-19) పోటీలకు మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని జె.దివ్య ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలేఖ బుధవారం ప్రకటనలో తెలిపారు. వనపర్తి క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న దివ్య ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు.

ఖేలో ఇండియాకు విద్యార్థులు

వనపర్తి రూరల్, జనవరి 10 : మండలంలోని చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఝాన్సీ ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్‌కు ఎంపిక కావడంపై హెడ్ మాస్టర్ గణేశ్, సర్పంచ్ భాను ప్రకాశ్‌రావు పాఠశాల ప్రాంగణంలో బుధవారం విద్యార్థినిని శాలవాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పీఈటీ శేఖర్ మాట్లాడుతూ.. ఈనెల 20, 21వ తేదీ నుంచి జరగనున్న ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీల్లో విద్యార్థిని ఝాన్సీ పాల్గొంటుందని తెలిపారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

వనపర్తి టౌన్, జనవరి 10 : జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నర్సింహకాలనీలో ముగ్గుల పోటీలను బుధవారం ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు వివిధ రకాల ముగ్గులను వేశారు. మొదటి బహుమతి మాధవి, ద్వితీయ బహుమతి దమయంతి, తృతీయ బహుమతి స్వాతి గెలుచుకున్నారు. వీరికి ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీ, అధ్యక్షురాలు కవిత బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా సంఘం నాయకురాలు రేణుక, సువర్ణ, సుశీల, రంజాబి, పార్వతి, కాశమ్మ, శోభతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

కొత్తకోట మండలంలో ..

కొత్తకోట, జనవరి 10 : పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు గుంత సురేశ్, గౌరవ సభ్యులు విశ్వనాథం వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. 20మంది మహిళలు పాల్గొన్నారు. మొదటి బహుమతి హరికారెడ్డికి నాలుగు తులాల వెండి, స్వర్ణలతకు రెండో బహుమతి మూడు తులాల వెండి, శ్యామలకు మూడో బహుమతి రెండు తులాల వెండి, నాలుగో బహుమతి శైలజకు తులం వెండి ఎమ్మెల్యే సతీమణి కవిత అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, కౌన్సిలర్లు సంధ్య, లావణ్య, భాగ్యలక్ష్మి, స్వప్న, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు



కొత్తకోటలో విజేత కవితను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

వందశాతం ఆన్‌లైన్ పూర్తిపై అభినందన

అలంపూర్, జనవరి 10: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ వందశాతం పూర్తిచేసిన అలంపూర్ మున్సిపాలిటీని ఆర్డీఎంఏ(రీజినల్ డైరెక్టర్ మున్సిపల్ ఆఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్) శ్రీనివాస్ రెడ్డి అభినందించినట్లు మున్సిపల్ కమిషనర్ నర్సయ్య పేర్కొన్నారు. అందులో భాగంగా తక్కువ సమయంలో ఎక్కువ పనిచేసి ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ఆన్‌లైన్ చేసిన అలంపూర్ మున్సిపాలిటీ సిబ్బందిని బుధవారం కమిషనర్ అభినందించారు. రాష్ట్రంలో 114 మున్సిపాలిటీలకుగానూ మొదటగా దరఖాస్తులను ఆన్‌లైన్ అలంపూర్ మున్సిపాలిటీ పూర్తి చేయడంపై హర్షం వ్యక్తం చేశారన్నారు. అలంపూర్ మున్సిపాలిటీలో పదివార్డులకుగానూ మొత్తం 3,499 దరఖాస్తులు స్వీకరించి వాటిని కంప్యూటర్‌లో పొందుపర్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మహ్మద్ షరీఫ్, నారాయణ, మద్దిలేటి, వార్డు ఆఫీసర్లు ఆంజనేయులు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ముమ్మరంగా దరఖాస్తుల ఎంట్రీ

అయిజ, జనవరి 10: ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ ఎంట్రీ ముమ్మరంగా సాగుతున్నది. పట్టణంలోని తాసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతోపాటు మున్సిపాలిటీ కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతున్నది. బుధవారం నాటికి మండలంలోని 28 జీపీల నుంచి 15,523 దరఖాస్తులు రాగా, 8,600 ఆన్‌లైన్ చేసినట్లు ఎంపీడీవో సాయిప్రకాశ్ తెలిపారు. మున్సిపాలిటీలోని 20వార్డుల్లో 8,871 దరఖాస్తులు రాగా, 6,098 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ తెలిపారు. మున్సిపాలిటీలో రెండు రోజుల్లో వందశాతం ఎంట్రీ పూర్తిచేస్తామని కమిషనర్ పేర్కొన్నారు.

సిబ్బందిని అభినందిస్తున్న పుర కమిషనర్ నర్సయ్య

జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్

గద్వాల, జనవరి 10 : జిల్లాకేంద్రంలోని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో జడ్జి కుషాను కలెక్టర్ బీఎం సంతోష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జడ్జికి పూల బొకే అందజేయగా జడ్జి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పెండింగ్ కేసుల వివరాలను కలెక్టర్ జడ్జిని అడిగి తెలుసుకున్నారు.

మార్కెట్ ధరల ప్రకారం కందులు కొనుగోలు

- గద్వాల అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు

గద్వాల, జనవరి 10 : ధరల స్థిరీకరణ నిధి పథకం కింద రైతుల నుంచి మార్కెట్ ధరల ప్రకారం కందులు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు జిల్లా కొనుగోలు కమిటీని ఆదేశించారు. బుధవారం తన చాంబర్‌లో కందుల కొనుగోలుపై జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 22, 590 ఎకరాల్లో రైతులు కంది పంటసాగు చేశారని, ఎకరాకు ఐదు క్వింటాళ్ల చొప్పున కందులు కొనుగోలు చేస్తామని తెలిపారు. కందుల కొనుగోలు కోసం జిల్లాలో 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీసీవో ప్రసాద్‌రావు, డీఎంవో పుష్ప, డీఏవో గోవింద్ నాయక్, మార్క్‌ఫెడ్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను జాగ్రత్తగా పెంచాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

ఖిల్లాఘణపురం, జనవరి 10: నర్సరీల్లో మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పర్‌పల్లి, మానాజీపేట, అల్లమాయిపల్లిలోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న నర్సరీలో మొక్కలు పెంచేవిధంగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా హరిత హారంలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలన్నారు.

వ్యక్తికి రిమాండ్

గోపాల్‌పేట, జనవరి 10 : అమ్మాయితో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని పోలీసులు అరెస్టుచేసి కోర్టుకు పంపగా నిందితుడికి కోర్టు రిమాండ్ విధించింది. ఎస్సై వెంకటేశ్వర్లు కథనం మేరకు..మండలంలోని లక్ష్మీతండాకు చెందిన కాట్రావత్ సంతోష్ అదే తండాకు చెందిన ఓ అమ్మాయితో అసభ్యంగా ప్రవర్తించగా, అమ్మాయి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి, నిందితుడిని అరెస్టు చేసి బుధవారం కోర్టులో హాజరు పర్చగా, అతడిని రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

జూనియర్ కళాశాల తనిఖీ

పాన్‌గల్,జనవరి10: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి జాకీర్ హుస్సేన్ తనిఖీ చేశారు. విద్యార్థులు, అధ్యాపకుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈసందర్భం గా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫుడ్ మేళా

ఫుడ్ మేళాలో